మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం | 1 | నవంబర్ | 2023 | పేజీలు : 9





# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- నిర్వహణ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్

సిద్దిపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ ప్రతినిధిః పోలింగ్ రోజున ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైన్స్ నియోజకవర్గం వారీగా ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, దుబ్బాక నియోజకవర్గంలోని లచ్చపేట తెలంగాణ మోడల్ స్కూల్‌లో అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారికి ఎలాంటి సమస్య ఎదురైనా డైరీలో నోట్ చేసుకొని అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. వందశాతం ఎన్నికల ప్రక్రియ గురించి ఈ శిక్షణలో నేర్చుకోవాలన్నారు. హ్యాండ్‌బుక్, ఈవియం బ్రోచర్ బుక్‌లను పోలింగ్‌కు నెలముందే పుస్తకాలు అందిస్తున్నట్లు, వాటిని క్షుణ్ణంగా చదివి పోలింగ్ ప్రక్రియ వందశాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ రోజు నిర్వహించే మాక్‌పోల్ ప్రక్రియ ద్వారా విధులు ఎలా నిర్వహించాలో తెలుసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట దుబ్బాక, సిద్దిపేట ఆర్‌ఓలు గరిమా అగ్రవాల్, రమేష్ బాబు, ఏఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- అభ్యర్థులు ముందుగా సరైన అనుమతులు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్

2 లో




# మనకు మనమే పోటీ

- చేసిందే చెబుదాం
- విపక్షాలు ఓటెలా అడుగుతాయి?
- మనందరిది కుటుంబం
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేటలో మనకెదురు లేదు... పోటీ అసలే లేదు. మండలానికి-మండలానికి, గ్రామానికి-గ్రామానికి , వార్డుకు వార్డు మధ్యే పోటీ అని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తొమ్మిదేళ్లలో సిద్దిపేటను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టాం. చేసిన ప్రతి పనిని పుస్తక రూపంలో పొందుపరిచాం. ఇంటింటికి వెళ్లండి, చేసిందేంటో చెప్పి ఓటడగండి అన్నారు. చేసిందే చెబుదాం.. సిద్దిపేట ప్రజల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసే దిశగా ముందుకు సాగుదామన్నారు. మంగళవారంనాడు సిద్దిపేటలో ఆయా మండలాలు, నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీష్‌రావు పాల్గొన్నారు. అందరినీ కలుపుకు పోవాలి... ఆడొకరు.. ఆడొకరు ఇతర పార్టీవాళ్లున్నా సముదాయించుకొని తీసుకురావాలి. అప్పుడే అనుకున్న లక్ష్యం సాధించగలుగుతామన్నారు. తానేనాడూ మంత్రిననో, ఎమ్మెల్యే అనో మీతో ఉండలే... మనమంతా ఒక కుటుంబం... ఒకరికొకరం సమిష్టిగా ఇప్పటి వరకు ముందుకు సాగుతున్నాం. ముందూ ఇదే పంథా కొనసాగుతుందన్నారు. సిద్దిపేటలో

మిగతా 2లో..







## కార్యకర్తలే నా ఆరోగ్యానికి బలం

### చింతా ప్రభాకర్



సంగారెడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్‌: కార్యకర్తలే నా ఆరోగ్యానికి బలం అని చింతా ప్రభాకర్ అన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలు సంగారెడ్డికి వచ్చి ప్రచారం చేసినా కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి గెలిచే ప్రసక్తి లేదన్నారు. తాను అసెంబ్లీలో ఉన్నా, ఆసుపత్రిలో ఉన్నా కార్యకర్తలు, ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందిస్తానన్నారు. ప్రతి కార్యకర్త ఈ ఎన్నికలు ఉన్నన్ని రోజులు అభ్యర్థిగా పని చేయాలని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం బాధాకరం

### బీజేపి మండల పార్టీ అధ్యక్షులు కిషన్




దౌల్తాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్‌: దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చాలా బాధాకరమని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యరిథ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, వారి వెనుక ఉన్న వారెవరైనా సదరు వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. బీజేపి పార్టీపై విమర్శలు చేయడం సరికాదని, నిజానిజాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి సర్పంచ్ సురేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, బీజేపి నాయకులు భూపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామస్వామి గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులుగా ఇక్బాల్ హుస్సేన్ ఎన్నిక



సదాశివపేట, అక్టోబర్ 31, మనం న్యూస్‌: సదాశివపేటలోని పాత కేరీకి చెందిన ఇక్బాల్ హుస్సేన్‌ను బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులుగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. చంతా ప్రభాకర్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకొని కేసీఆర్‌కు విజయాన్ని బహుమతిగా ఇస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన చింతా ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింత గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు చీల మల్లన్న, పిలిలగుండ్ల వీరేశం, ఎర్రోళ్ల చిన్న తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మనకు మనమే పోటీ

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధిని చూసి నేర్చుకునేలా చేసినం. అంతా సిద్దిపేటకేనా అంటూ మాట్లాడే ప్రతిపక్షాలకు సిద్దిపేటలో ఓటడిగే నైతికత ఎక్కడిదన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలం అందని ఇల్లే లేదని, ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, రైతుబీమా కళ్యాణలక్ష్మి, 24 గంటల కరెంటు, సాగునీరు, తాగునీరు ఇంటింటికి వివరించాలన్నారు. ఒకనాడు ఉపాధి కోసం బొంబాయి, బొగ్గుబాయి, దుబాయ్ అంటూ తిరిగే పరిస్థితులు ఇపుడు ఉన్నాయా ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. ఎవుసానికి 24 గంటల కరెంటిస్తున్న రాష్ట్రానికి పక్కరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శివకుమార్ వచ్చి ఐదు గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్తున్నాడు. ఇదే మనము అందరికీ చెబుదామన్నారు. ఒకనాడు ఎరువుల కోసం, కరెంటు కోసం ఎన్నో బాధలు... ఇప్పుడవి మచ్చుకైనా కనిపిస్తున్నాయా...? ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఒకనాడు ఎండాకాలం వచ్చిందంటే తాగునీళ్లకే గోసుండేది, నేడు ఎండాకాలంలో మత్తళ్లు దుంకుతున్న చెరువులు, ఒకనాడు ఎన్నికల నినాదంగా ఉన్న సిద్దిపేటకు రైలు కళ్ల ముందే కనిపిస్తున్నాయి. నేను వేరు మీరు వేరు కాదు, మీరు సహకరిస్తేనే ఇంతవాన్నయ్యా... మీ గౌరవం పెరిగే తీరుగానే ముందుకు సాగుతా అన్నారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పట్టణాలను వదిలి ప్రజల మధ్యలోకి వెళ్లాలి. అప్పుడు అనుకున్న లక్ష్యం సాకారమవుతుందన్నారు. 16 వేల మందికి పార్టీ పక్షాన డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించాం, 10 వేల మంది మహిళలకు కుట్టు మిషన్‌లు ఇచ్చాం... ఇవ్వే చెబుదాం.. దీవెనివ్వమని కోరుదామన్నారు.

**–ప్రభాకర్‌కు అండగా ఉందాం...**

సౌమ్యుడు, ప్రజల మనిషి దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై దాడి అత్యంత దుర్మార్గమని, దుబ్బాకను కాపాడుకోవడం, ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండడం మన బాధ్యత అని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలో ఎలాగూ మెజార్టీపైనే దృష్టి. కొంతమంది దుబ్బాకకు వెళ్లి ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గత ఉప ఎన్నికల్లో పెద్దపెద్ద మాటలు చెప్పి రూపాయి నిధులు తీసుకురాని ఎమ్మెల్యే విషయమై ఇంటింటికి వివరించాలన్నారు. వంద ఓట్ల ఇంచార్జ్‌లు ఎన్నికల విషయంలో ముఖ్యపాత్ర అన్నారు.

**ఔర్ ఏక్ దక్కా... దేడ్ లాఖ్ పక్కా**

ఒక్కసారి ఏటేస్తే ఐదేండ్లు అండగా ఉంటున్నారు. ప్రతి పండుగలో ఉంటు



న్నారు... ప్రతి కష్టంలో ఉంటున్నారు... ఆపతి, సంపతి అన్నింటికీ మీరే. ఈ నెల రోజులు మీ కోసమే పని చేస్తాం, గతంలో మెజార్టీని బద్ధలు కొడుతాం... ఔర్ ఏక్ దక్కా ... దేడ్ లాఖ్ పక్కా అంటూ నాయకులు కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దారు, సిద్దిపేట ఖ్యాతిని ఎల్లలు దాటించారు. ఎక్కడికెళ్లినా సిద్దిపేటోళ్లంటే గౌరవం ఇచ్చేలా చేశారు. ప్రతి సందర్భంలో అండగా ఉంటున్న హరీష్‌రావుకు తామంతా అండగా ఉన్నామన్నారు.

**నవ సిద్దిపేట పేరుతో పుస్తకం**

తొమ్మిదేళ్లలో సిద్దిపేట అభివృద్ధిపై ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. నియోజకవర్గంలో జరిగిన ప్రతి పనిని కళ్లకు కట్టేలా ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా రూపొందించిన పుస్తకం ప్రతి ఇంటికి చేరాలని , ఇందులోని ఒక్కో ఫోటో మన అభివృద్ధికి తలమానికమన్నారు.



## మంత్రి హరీష్‌రావు కాన్వాయ్ తనిఖీ చేసిన పోలీసులు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 31, మనం న్యూస్‌: ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా మంత్రి హరీష్‌రావు కాన్వాయ్‌ను సిద్దిపేట జిల్లా పొన్నాల ప్రధాన రహదారి వద్ద మంగళవారం పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు హరీష్‌రావు పూర్తిగా సహకరించారు. అతని వాహనంతోపాటు ఇతర వాహనాలను సైతం పోలీసులు పరిశీలించారు.





## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

సంగారెడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్‌: శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్పీ రూపేష్‌తో కలిసి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నామినేషన్‌ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ, నియమ నిబంధనలు, ఖర్చుల రిజిస్టర్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్‌పై ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో మోడల్ కోడ్ అమలులోకి రావడం జరిగిందన్నారు. వచ్చే నెల 3వ తేదీన నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణ ముగుస్తుందని, అభ్యర్థులు తమ నామినేషన్‌లను నవంబర్ 10వ తేదీన సాయంత్రం 3 గంటలలోగా అందించాలన్నారు. అక్రమ రవాణా, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, ఇతర వివరాలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నామినేషన్ నమోదైన నాటి నుండి ఖర్చుకు సంబంధించి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ నమోదైన నాటి నుండి నవంబర్ 30 వరకు ఖర్చుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థుల ఏజెంట్లు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ముద్రించే కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా, స్క్రోలింగ్, అడ్వైటైజ్‌మెంట్ తదితరాలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా ముందస్తుగా ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, సంబంధిత నోడల్ అధికారులు, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చని బిఆర్ఎస్, బీజేపి పార్టీలు

**-డబుల్‌బెడ్‌రూమ్, దళిత, బిసి బంధులు ఇవ్వని బిఆర్ఎస్**

**-ఉప ఎన్నికల హామీలు నెరవేర్చని ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**-దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి**



తొగుట, అక్టోబర్ 31, మనం న్యూస్‌ః ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్, బీజేపి పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీనివాస్‌ఎరడ్డి తన స్వగ్రామం తుక్కాపూర్‌లో కామిండ్ల దేవుడికి పూజలు నిర్వహించిన అనంతరం పెద్దమాసాన్‌పల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకొని గుడికందుల, ఘనపురం గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ గుడికందుల, ఘనపురంలో అర్హులందరికీ ఇండ్లు కట్టించారా అని ప్రశ్నించారు. దళితబంధు, బిసిబంధు ఎంత మందికి ఇచ్చారో బిఆర్ఎస్ నాయకుల వద్ద జవాబు ఉందా అని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నోటిఫికేషన్‌లకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతులకు ఉచిత ఎరువులు వంటి హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెట్టి ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టుడుతున్నాడన్నారు. సిద్దిపేట, గజ్వేల్ మాదిరిగి మల్లన్న సాగర్ నిర్వాసితులకు పరిహారం ఇప్పిస్తానని నేడు ఆ హామీలు నెరవేర్చకుండా ప్రజల్లోకి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. దివంగత నేత ముత్యంరెడ్డి తొగుట మండల ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి మంజూరు చేస్తే నేటి వరకు కట్టలేదని, బ్రిడ్జి నిర్మాణానికి ఎంపి, ఎమ్మెల్యేలు ఫోటోలు దిగారు కానీ బ్రిడ్జి మాత్రం ఎందుకు చేపట్టలేదో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను ఖచ్చతంగా అమలు చేస్తుందన్నారు. తనను గెలిపిస్తే తొగుట మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, జిల్లా నాయకులు చెరుకు విజయరెడ్డి, యెన్నం భూపాల్‌రెడ్డి, బూస నిరంజన్‌రెడ్డి, మడల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.







## చంద్రబాబు నాయకుడు విడుదల పట్ల

# టిడిపి నాయకుల సంబరాలు

కొమురవెల్లి/చేర్యాల, అక్టోబర్ 31, మనం న్యూస్‌ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడు జైలు నుండి విఉడదల కావడం పట్ల మంగళవారం కొమురవెల్లి, చేర్యాల ప్రాంత టిడిపి పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చేర్యాల, కొమురవెల్లి మండలాల అధ్యక్షులు పబ్బోజు రాములు చారి, కుర్రారం బాల నర్సయ్య మాట్లాడుతూ అభివృద్ధిప్రదాత 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబునాయకుడు మీద ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా కేసులు పెట్టి 52 రోజులు జైలులో నిర్బంధించి పైశాచిక ఆనందం పొందారన్నారు. ఏపి సీఎం జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ కుమ్మక్కై టిడిపి నాయకుడిపై లేనిపోని అభాండాలు మోపి ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, జైలులో పెట్టి ఆయనపై ఏం సాధించారని విమర్శించారు. రానున్న రోజుల్లో రాబోయేది టిడిపి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి బీర్ల శ్రీరాములు, పాము శివలింగం, ఎండి. ఎక్బాల్, కమలాపురం కిష్టయ్య, నర్ర కేశవులు, వల్లెపు వెంకటేశం, పల్లపు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ



నంగునూరు, అక్టోబర్ 31, మనం న్యూస్‌ః భారతదేశ తొలి ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ ముందు చూపు, ధృఢ వైఖరి వల్ల భారత దేశాన్ని మనం ఈ రోజున నిండుగా చూడగలుగుతున్నామన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, భద్రత కోసం పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవింద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూరంపల్లిలో ఉద్రిక్త వాతావరణం

**మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా బంద్ ప్రశాంతం**



దౌల్తాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్‌ః దౌల్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. కాగా సూరంపల్లి గ్రామంలో సోమవారం ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా సూరంపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. నిందితులను వెంటనే గుర్తించి శిక్షించాలని స్థానిక మాజీ ఎంపిటిసి సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని దౌల్తాబాద్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన

## మాజీ ఎంపిపి ఘంటా రేణుక రవిందర్



తొగుట, అక్టోబర్ 31, మనం న్యూస్‌ః తొగుట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి ఘంటా రేణుక రవిందర్ బిఆర్ఎస్ పార్టీని వీడి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిపితోపాటు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు బుర్ర అనిత నర్సింలు, రైతుబంధు సమితి అద్యక్షులు గొల్ల రాములు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హుస్సేన్, ఎండి. ఖాజా, చాన్, దేవునూరు రామయ్య తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలతో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొగుట మండల ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సేవాదళ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్న భూపాల్‌రెడ్డి, భూస నిరంజన్‌రెడ్డి, చెరుకు విజయ రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్‌ః ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హర్షద్, మహేష్, ఎల్లం, జహంగీర్, నవాజ్, సుదర్శన్, రత్నారెడ్డి, కన్నారెడ్డి, రాజు, కొండల్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం




చేర్యాల, అక్టోబర్ 31, మనం న్యూస్ః చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర తొలి హోంశాఖ మంత్రి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ జి. సర్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశంలో అనేక సంస్థానాలు ఉండేవని, అవి నేటికీ అవే స్వాతంత్రంగా ఉంటూ భారతదేశంలో విలీనానికి ఒప్పుకోనప్పుడు నాటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో అనేక సంస్థానాలకు స్వాతంత్ర భారత దేశంలో విలీనం చేసి దేశ సమైక్యతను కాపాడారు. ందుకే ఆయన జన్మదినం అక్టోబర్ 31ని సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి భారత జాతి మరువలేనిదన్నారు. ఈ సమావేశంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధ్యాపకులు విదాయసాగర్, పరశురాములు, రవి, శ్యాంసుందర్, కవిత, స్వప్న, పద్మలత, చంద్రమోహన్, అనూష, సంపత్ కుమార్ , రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలి

### పలు దేవాలయాల్లో నాయకుల పూజలు

కొండపాక, అక్టోబర్ 31, మనం న్యూస్ః ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మర్పడగ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంతో ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రోల్ల రమేష్, సీనియర్ నాయకులు ఏముల్ల రాజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, యాబెల్లి మల్లయ్య, మర్పడగ ఉప సర్పంచ్ యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ సెల్ బాల్‌నర్సయ్య, బొంతల శ్రీనివాస్‌రెడ్డి, దర్గా సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కుకునూరుపల్లి రామాలయంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, బిసి సంఘం జిల్లా అధ్యక్షుల కందూరి ఐలయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా గౌడ్ తదితరులు పూజలు నిర్వహించారు.

# రైతులకిచ్చిన హామీలు నెరవేర్చని బిఆర్ఎస్

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



కొమురవెల్లి, అక్టోబర్ 31, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రైతాంగానికి చెప్పినవన్నీ చేయలేదని, వ్యవసాయ రంగంలో సంక్షభంతో రైతుల ఆత్మహతయలు జరుగుతున్నాయని, దీంతో రాష్ట్రానికి ఆదాయం పెరగక రైతుల జీవన పరిస్థితి మెరుగు పడడం లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాఉ. అనంతరం శోభన్ మాట్లాడుతూ 2023 నవంబర్ 30న తెలంగాణకు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తిరిగి పాలకవర్గ బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించిందని, కానీ గతంలో రైతులకు ఇచ్చిన హామీలను కూడా కనీసం అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం పాస్‌పుస్తకాలు లేని లక్షల మంది రైతులకు రైతుబంధు రావడం లేదని, పోడు రైతులకు ప్రభుత్వం చెప్పిన మాటకు, తర్వాత అమలుకు పొంతన లేదన్నారు. ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, నాలుగేళ్లుగా రుణమాఫీ అవుతుందని లోన్‌లు కట్టకపోవడంతో వడ్డీభారం పెరిగిందన్నారు. వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించి వెంటనే మాఫీ చేయాలన్నారు. ఏటా మిల్లర్లు, ధాన్యం కొనుగోలు సంస్థలు మార్కెట్ కమిటీలు కుమ్మక్కై రూ. 500 కోట్లు కుంభకోణం సాగించి రైతులను దివాళా తీయిస్తున్నారన్నారు. స్పష్టమైన ఆధారాలు చూపినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మహిళా రైతులకు ఎలాంటి పథకాలు లేవని, ముఖ్యంగా పంటల ఉత్పాదకత పెంచడానికి గతంలో ఉన్న వ్యవసాయ పరిశోధనలకు తగు నిధుల కేటాయింపులేవని, మరి రైతులకు ఏం కావాలన్నారు. రెవెన్యూ రికార్డుల్లోని లోపాలను సరి చేయాలి, రిజర్వు బ్యాంక్ ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రతి బ్యాంకు తమ వ్యాపార ధనంలో 18 శాతం పంట రుణాలు, 22 శాతం దీర్ఘకాలిక, అనుబంధ రుణాలు ఇవ్వాలన్నారు. పరిశోధనలకు, యూనివర్సిటీలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి కోల్డ్ స్టోరేజీలు, గోదాములు మండల స్థాయిలో నిర్మించాలన్నారు. వ్యవసాయ శాఖ ఏటా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, నక్కల యాదవరెడ్డి, ముడోజు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పారపు శ్రీనివాస్, బద్దిపడగ కృష్ణారెడ్డి, సభ్యులు మల్లారెడ్డి, రాజవర్ధన్, నర్సిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హస్తం గూటికి గులాబీ నేతలు

### కండువా కప్పి ఆహ్వానం పలికిన రేవంత్‌రెడ్డి

హుస్నాబాద్,అక్టోబర్ 31,(మనం న్యూస్)ః గులాబీ నేతలు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ నేతృత్వంలో టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం హైదరాబాద్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కాకతీయ యూనివర్సిటీ బోర్డు రిటైర్డ్ డైరెక్టర్ వీరన్న నాయక్, భూక్య రమేశ్ నాయక్, దరావత్ తిరుపతి నాయక్, కోర్ర దినేష్, కోర్ర శ్రీకాంత్ నాయక్, రాచర్ల శివ, అన్నబోయిన ప్రశాంత్, గుగులోతు అర్జున్, లావుడ్య చిన్న నాయక్, డా.తిరుపతి, తదితరులున్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

### -నిబంధనలు ఉల్లంఘించిన బిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

### -మిరుదొడ్డి ఎస్ఐ నరేష్



మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్ః ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ అన్నారు.మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘించిన బిఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిబం ధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మలు దగ్ధం చేయడంతోపాటు, రోడ్లపై ర్యాలీ నిర్వహించిన వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రతిపక్షాల దాడులకు భయపడేది లేదు

### -ప్రభాకర్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాల దాడులు

### -మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 31, మనం న్యూస్ః ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి దాడులు చేసినా బిఆర్ఎస్ శ్రేణులు భయపడేది లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు. మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం సంఘటనను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తొగుటలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ బాటలో అహింసా బాటలో తెలంగాణ సాధించుకున్న చరిత్ర సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తొమ్మిదేళ్ల బిఆరెస్ ప్రజా రంజక పాలనను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పారీట్లు అధికారం కోసం తెలంగాణలో హింసాయుత వాతావరణాన్ని ప్రేరేపిస్తున్నారన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. రెండుసార్లు ఎంపిగా గెలిచిన ప్రభాక్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్‌కు ధీటుగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నాడన్నారు. ఆయనకు గ్రామగ్రామాన వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు అంతమొందించడానికి పన్నాగం పన్నారన్నారు. ఉప ఎన్నికల్లో మాయమాటలతో గెలిచిన రఘునందన్‌రావు రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీజేపి నాయకులు బండి సంజయ్‌తోపాటు పలువురు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణాన్ని తయారు చేస్తున్నారన్నారు. మరో వారం రోజుల వరకు ప్రభాకర్‌రెడ్డి ప్రజల్లోకి రావడం సాధ్యం కాదని, కార్యకర్తలు కష్టకాలంలో ఎవరికి వారు కథానాకులై ముందుకు సాగాలన్నారు. మంత్రి హరీష్‌రావు దుబ్బాక నియోజకవర్గ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభాకర్‌వర్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, ఏఎంసి రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్, ఎంపిటిసిలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి, కుంభాల శ్రీనివాస్, చిలువేరి మల్లారెడ్డిలు, సొసైటీ వైస్ ఛైర్మన్‌లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, మడల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్‌కుమార్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని వెంటనే శిక్షించాలి



దౌల్తాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్ః దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడిలో నిందితులందరినీ గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని దండోరా శివరాజ్ ఆధ్వర్యంలో మండల టీఆర్ఎస్ నాయకులు కలిసి దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై కత్తి దాడి చేసిన గటాని రాజు యూట్యూబ్ ఛానెల్‌లో పని చేసినట్లు తెలిసిందని రాజుతోపాటు దుబ్బాక, దౌల్తాబాద్‌కు చెందిన కొందరు విలేకర్లపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో తెలిపారు. కత్తి దాడి సంఘటనపై పూర్తి సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో తెరాస మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ రహీమొద్దీన్, వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు దార సత్యనారాయణ, యాదగిరి, శివ, ఎంపిటిసి దేవేందర్, మధు, రాజేందర్, నరసింహారెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

కొండపాక, అక్టోబర్ 31, మనం న్యూస్ః కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంస్థానాల విలీనంలో వల్లభాయ్ చేసిన కృషిని వారు గుర్తు చేశారు. ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీదేవి, అనిత, శ్రీలీల, పద్మ, రాములు, సత్యనారాయణ, వెంకన్న, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చాలా బాధాకరం

### -నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్‌రాజ్



దౌల్తాబాద్, అక్టోబర్ 31, మనం న్యూస్ః ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం హేయమైన చర్య అని దుబ్బాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్ రాజు మండిపడ్డారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యా రాజకీయాలు తగదన్నారు. వారి వెనుక ఉన్నది ఎంతటి వారైనా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సూరంపల్లి గ్రామానికి చేరుకొని హత్యాయత్నం జరిగిన అంజయ్య నవాసానికి వచ్చి వారితో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ పాస్టర్లు జనరల్ సెక్రటరీ సత్యం, మండలాల అధ్యక్షులు పౌలు దినాకర్, రాజు, ధానియల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనలో

# ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదు

### -బిఆర్ఎస్ నాయకుల చిల్లర చేష్టలు మానుకోవాలి

### -బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు

మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్ః బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి విషయంలో బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుపై బురదజల్లడం మానుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. మంగళవారం బీజేపి నాయకులతో కలిసి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పినప్పటికీ దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు మాత్రం అత్యుత్సాహంతో రఘునందన్‌రావుపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రఘునందన్‌రావు గెలుపు ఖాయమైతుందని జీర్ణించుకోలేక రఘునందన్‌రావు దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు చిల్లర చేష్టలు మానుకోవాలన్నారు. లేనిపక్షంలో త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం దాడి చేసిన వ్యక్తి ఏ పార్టీవాడో బయటపెట్టాలని కోరారు. అలాగే బిఆర్ఎస్



అభ్యర్థి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీజేపి నాయకులు రోశయ్య, మల్లేశం, యాదగిరి, భూపాల్‌రెడ్డి, స్వామి, నర్సింలు, రవి, యాదగిరి, భాను, నిఖిల్, మధు, పర్శరాములు, సంజీవ్, నారాయణ రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై ప్రతిపక్షాల హత్యాయత్నం సిగ్గుచేటు

### -రాజకీయంగా ఎదర్కోలేకనే ఇలాంటి దాడులు

### -బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్ః దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయించడం ప్రతిపక్ష నాయకులకు తగదని బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి హత్యాయత్నాన్ని నిరసిస్తూ మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాలతోపాటు అన్ని గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ బంద్ నిర్వహించారు. మిరుదొడ్డి మండల కేంద్రంతో బంద్‌లో భాగంగా బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల్లో గెలుస్తున్నాడనే సంకేతాలతో ప్రతిపక్ష నాయకులు హత్యలకు తెరలేపి ఇలాంటి దుర్మార్గమైన పనులకు తెరలేపడం సిగ్గుచేటన్నారు. ఏదైనా ఉంటే సూటిగా రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల వలె బిఆర్ఎస్ నాయకులు కూడా తిరగబడితే ప్రతిపక్ష నాయకులు గల్లీలో కూడా తిరగరని ఎద్దేవా చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిన్న మాట్లాడిన మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఏదేమైనప్పటికీ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

అనంతరం ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని ప్రచారంలో పాల్గొనాలని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాబు, నాయకులు భూపతి గౌడ్, బాపురెడ్డి, లింగం, సత్యనారాయణ, రాధాకృష్ణ, రాములు, శేఖర్, రమేష్, మల్లయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

### -స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

### -ఫ్లాగ్‌మార్చ్‌లో సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి

దుబ్బాక టౌన్, అక్టోబర్ 31, మనం న్యూస్ః ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని సిద్దిపేట ఏసిపి సురేందర్ అన్నారు. మంగళవారం రోజున





సిపి శ్వేత ఆదేశానుసారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్‌లో దుబ్బాక సిఐ కృష్ణ, ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, ప్రజలు ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రజలు అధికారులు, పోలీసులకు సహకరించాలన్నారు. అన్ని పార్టీల వారు గ్రామాల్లో ప్రచారం చేసుకునే హక్కు ఉందని, ప్రజలెవరూ ఏ పార్టీని కూడ అడ్డుకోవద్దన్నారు. చివరగా తమకు నచ్చిన నాయకుడిని తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని ఆయన సూచించారు.

# స్వరాష్ట్రంలో నిరుద్యోగులకు మిగిలింది నిరాశే

**కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు**

**దుబ్బాక ఆత్మగౌరవాన్ని సిద్దిపేట వద్ద తాకట్టు పెట్టవద్దు**

**ఎంపి ఘటనలో నిజమేంటో బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలి**

**దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు**





దుబ్బాక టౌన్, అక్టోబర్ 31, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయనుకున్న రాష్ట్ర ప్రజలకు నిరాశే మిగిలిందని బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా బెల్టు షాపులే దర్శనమిస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే పింఛన్ కూడా తిరిగి బెల్టుషాపులోకే వెళ్తుందని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి, మండల పరిధిలోని అప్పనపల్లి, హసన్‌మీరాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేశానని, ప్రజల మనసులు గెలవాలంటే అభివృద్ధి చేయాలే తప్ప తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలెవరూ విశ్వసించరన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కత్తి దాడి ఘటనపై స్పందిస్తూ కాంగ్రెస్ కార్యకర్తే చేశాడని చెప్పినా కూడా ఇక్కడి బిఆర్ఎస్ నాయకులు కావాలని తనపై అసత్యారోపణలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. 20 ఏళ్లుగా ధర్మారం-దుంపలపల్లి రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోతే ఎమ్మెల్యేగా గెలిచాక రూ. 4 కోట్లతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రోడ్డును మంజూరు చేయించానన్నారు. కొంతమంది పనిగట్టుకొని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎవరెన్ని చేసినా తానేంటో దుబ్బాక ప్రజలకు తెలుసన్నారు. గెలిచినప్పటి నుండి దుబ్బాక అభివృద్ధి పైనే దృష్టి పెట్టానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు ద్వారా రూ.10 లక్షలు ఇస్తామని చెప్పిందని, కానీ ఏ ఒక్కరికి కూడా దళితబంధు రాలేదన్నారు. ఎన్నికల ముందు బిసిలకు బిసిబంధు పేరుతో డ్రామాకు తెరలేపిందని, ఏ ఒక్క బిసి సోదరులకు కూడా బిసిబంధు రాలేదని, కేవలం తమ అనుచరులు ఇద్దరుముగ్గురికి మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటికి ఒక్కటే పింఛన్ ఇస్తుందని, తన ఇంట్లో మాత్రం ప్రతి ఒక్కరికి ఉద్యోగం దక్కించుకున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని, వేసిన ఉద్యోగాలు కూడా ప్రశ్నాపత్రాల లీకుల పేరుతో పేద ప్రజల జీవితాలతో ఆడుకుందన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకునేందుకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేసిందని, అలాగే నేటి వరకు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. బీజేపి ప్రభుత్వం ఒక బిసిని ప్రధానమంత్రిని చేసిందని, గిరిజన బిడ్డను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీజేపి తరుపున బిసినే ముఖ్యమంత్రి అవుతారన్నారు. అనునిత్యం పేద ప్రజల సంక్షేమం కోసమే భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందన్నారు.జరగబోయే ఎన్నికల్లో సిద్దిపేట పెత్తనం దుబ్బాకలో చెల్లనివ్వమని, దుబ్బాక ఆత్మగౌరవాన్ని సిద్దిపేట వద్ద తాకట్టు పెట్టవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఇక్కడి ప్రజల ప్రేమాభిమానాలే శ్రీరామ రక్ష అని, వారి ఆదరాభిమానాలతో దుబ్బాకలో మరోమారు కాషాయ జెండా ఎగరడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, నాయకులు తొగుట రవిందర్, పగడాల నరేందర్, దూలం వెంకట్ గౌడ్, సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీను, పుట్ట వంశీ, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, మంద అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి ప్రభాకర్‌రెడ్డిని కాపాడిన కానిస్టేబుల్‌కు ఎస్పీ ప్రశంసలు



సంగారెడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్ః ప్రాణాలకు తెగించి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని కాపాడిన పర్సనల్ సెక్యూరిటీ ఈఆర్ హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, గంగరాంలను ఎస్పీ సంగారెడ్డిలోని తన కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా ప్రశంసించారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మీటింగ్ అనంతరం సూరంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పరామర్శించి వస్తుండగా ఎంపి కారు వద్ద ఓ వ్యక్తి కత్తితో దాడికి యత్నించి పొట్ట భాగంలో గాయపరచగా పక్కనే ఉన్న గన్‌మెన్ తక్షణమే స్పందించి అతన్ని అదుపుచేసే క్రమంలో గన్‌మెన్ ప్రభాకర్ కూడా గాయపడ్డారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని, గాయపడిన ఎంపి ప్రథమచికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి పంపించి అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ తక్షణమే స్పందించడం వల్ల ఎంపి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడడం జరిగిందన్నారు. విఐపిల వద్ద పని చేసే సెక్యూరిటీ ఆఫీసర్స్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ముదిరాజ్‌ల డిమాండ్‌లను మేనిఫెస్టోలో చేర్చాలి

**ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

దుబ్బాక, అక్టోబర్ 31, మనం న్యూస్ః ముదిరాజ్ హక్కుల కోసం దుబ్బాక నియోజకవర్గంలో రాయిని దివిటి సత్తయ్య ముదిరాజ్ చేపట్టిన సైకిల్ యాత్రకు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, జేఏసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సుతారి రాజు, సిద్దిపేట నియోజకవర్గ కన్వీనర్ పడిగె ప్రశాంత్ ముదిరాజ్‌లు సంఘీభావం తెలిపారు. మంగళవారం సైకిల్ యాత్ర దుబ్బాక మండల పరిధిలోని గంభీర్‌పూర్‌లో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజలంతా హక్కుల కోసం గత ఆరు నెలలుగా గొంతెత్తి అడుగుతున్న ప్రధాన రాజకీయ పార్టీలు నోరు మెదపడం లేదన్నారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లను పట్టించుకోవడం లేదని, మన హక్కులను మనం సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తోడెంగల నవీన్, పుల్లూరు సుధాకర్, గుడిపల్లి వికాస్, పిట్ల నాగార్జున, జంగిటి అరవింద్, ఇట్టబోయిన మధు, గౌరబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ



సంగారెడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్ః సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కలెక్టరేట్‌లోని అధికారులు, సిబ్బందిచే రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞను చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకిత భావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నగేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ రూపేష్



సంగారెడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నేటి నుండి నవంబర్ 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ రూపేష్ తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారో కోలు, నిరసనలు, ర్యాలీలు వంటి కార్యక్రమాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ప్రజాధనానికి నష్టం కలిగించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిద్దాం



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 31, మనం న్యూస్: మాజీ ప్రధాని, దివంగత నేత ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ, నియోజకవర్గ ఇంచార్జ్ తాడూరి శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరిలు అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబ సంక్షేమం కోసం కష్టపడితే కాంగ్రెస్ పార్టీ కుటుంబమంతా దేశ ప్రజల కోసం పని చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే సీఎం కేసీఆర్ అధికార దుర్వినియోగం చేశారన్నారు. పదేళ్ల పాలించిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్, గూడూరు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన బీజేపి నాయకురాలు



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 31, మనం న్యూస్: సిద్దిపేట పట్టణానికి చెందిన బీజేపీ మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు ఇంద్రా రాణి బీజేపీ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో మంత్రి హరీష్‌రావు సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి సిద్దిపేట అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

**ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది**

**ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్**

**ప్రచారాన్ని అడ్డుకుంటే చర్యలు తప్పవు**

**హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్**



హుస్నాబాద్,అక్టోబర్ 31,(మనం న్యూస్): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్ అన్నారు. ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం హుస్నాబాద్, అక్కనపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, తోటపల్లి, చౌటపల్లి, మల్లంపల్లి జిల్లెలగడ్డ, గ్రామాల్లో మిలటరీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.కిరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని ఆయన తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారమివ్వాలన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారమివ్వాలని ఆయన సూచించారు. మద్యానికి, డబ్బులకు మరే ఏ ఇతర వస్తువులకు బానిసలు కావొద్దన్నారు. మీకు నచ్చిన, మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఏ పార్టీ వారైన వచ్చి ప్రచారం చేస్తే ఎవరూ అడ్డుకోవద్దన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రచారం ఏవరైనా చేసుకోవచ్చు అన్నారు. ప్రచారాన్ని అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, అక్కనపేట ఎస్.ఐ.తాంద్ర వివేక్, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

## ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**చట్టాల పై అవగాహన పెంచుకోవాలి**

**బాల్య వివాహాలు జరిగితే సమాచారమివ్వాలి**

**హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్**




హుస్నాబాద్,అక్టోబర్ 31,(మనం న్యూస్): ఈవ్‌టీజింగ్‌లకు ఏవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హుస్నాబాద్ సి.ఐ. ఎర్రల కిరణ్ హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు, బాలికలకు మహిళ రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, తదితర అంశాల పై సి.ఐ.కిరణ్ అవగాహన కల్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో పోలీస్ కమీషనర్ శ్వేత ఆదేశానుసారం చట్టాల పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అసభ్యకరమైన సంఘటనలు ఎదురైతే అమ్మాయిలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్, డయల్ 100 నంబర్లకు సమాచారమివ్వాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దన్నారు. శ్రద్ధతో చదివి జీవిత లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలో అనే అంశాలను ఆయన విద్యార్థులకు తెలియజేసారు. బాల్య వివాహాలు చేసుకోవద్దు అని ఏవరైనా బాల్యవివాహాలు చేసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాలు, చట్టాల గురించి విద్యార్థినిలకు ఆయన వివరించారు. రోడ్డు పై వెళ్ళేటప్పుడు అవహేలనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబండించిన వెంటనే డయల్ 100 కి కాల్ చేయాలన్నారు. సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ బృందం సైదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, మల్లేశం, శివకుమార్, తదితరులున్నారు.

## ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు

**ఎన్నికల నియమావళిని పాటించాలి: రిటర్నింగ్ అధికారి బెన్ షాలోమ్**



హుస్నాబాద్,అక్టోబర్ 31,(మనం న్యూస్): పోలింగ్ రోజున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో బెన్ షాలోమ్ అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరికి ఈవీఎంల పై అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. ఆనంతరం రిటర్నింగ్ అధికారి బెన్ షాలోమ్ మాట్లాడుతూ ఈవీఎంల పై 208 మందికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్నికల రోజున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయం లోపల ఎన్నికలను ముగించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అన్నిటిపైన, ఈవీఎంల పై పూర్తి అవగాహన కలిగి ఉండే విధంగా ఆర్.వో., పి.వో.చ బుక్‌ను ఒక్కటికి రెండు సార్లు చదవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దారులు, మాస్టర్ ట్రేనర్స్, తదితరులున్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్**



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 31, మనం న్యూస్: భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఏఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవనం వద్ద జెండాను ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్‌తో కలిసి ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల కొరకు పోరాడిన సంఘం ఏఐటియుసి అన్నారు. కేంద్రంలోని బీజేపి, తెలంగాణలోని బిఆర్ఎస్ కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల వల్ల కార్మికులకు పనిభద్రత కరువైందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం, బడా పెట్టుబడిదారుల కోసం పని చేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాయన్నారు. 8 గంటలు పని చేసే నిబంధన నుండి 12 గంటలకు పెంచడం తగదన్నారు. కార్మికులు ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుటిసి జిల్లా సహాయ కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు మల్లేశం, సహాయ కార్యదర్శి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

### కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణగౌడ్



సదాశివపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ వల్లే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం 9వ వార్డు కౌన్సిలర్ శివలక్ష్మి సత్య నారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్డాతూ బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరికి వివరించారు. సంగారెడ్డి అభ్యర్థి చింతాప్రభాకర్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. మురికి కాలువలు, సిసి రోడ్లు చింతా ప్రభాకర్ ద్వారానే పూర్తి చేసుకున్నామని ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గజ్వేల్ గడ్డపై ఈటెల గెలుపు ఖాయం

### బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్



జగదేవ్‌పూర్, అక్టోబర్ 31, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ అనుక్షణం ప్రజా క్షేత్రంలో ఉండే నాయ కుడు ఈటెల రాజేందర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలవ డం ఖాయమని బీజేవై యం మం డల అధ్యక్షు లు గుర్రం శ్రీధర్ అన్నారు. మంగళవారం ఆయన విలేక ర్లతో మాట్లాడుతూ ఎన్నికల వేళ అధికార పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసి నా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో కాగితా ల వరకే పరిమితం అవుతుందని ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల నాయకుడు ఈటల రాజేందర్‌ను గజ్వేల్ ప్రజలు కడుపులో పెట్టుకొని చూసుకుంటారన్నారు. ప్రతి ఒక్కరు ఈటల రాజేందర్‌ను కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపంచాలని కోరారు. ఈటల గెలుపుతో గడీల పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. బీజేపి బలపరిచిన ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపంచాలని ప్రజలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## పాపన్నపేటలో ఘనంగా ఏక్తా దివస్



పాపన్నపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ః దేశం గర్వించదగ్గ నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పాపన్నపేట ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భట్టు నాగరాజు పేర్కొన్నా రు. ఆయన అడుగు జాడల్లో మనమంతా నడవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా 2కె రన్, ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత కోసం మనమంతా పాటుపడుదామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వీరేశం, సుభాష్. శోభారాణి, ఎంఆర్‌సి సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో హత్యా రాజకీయాలు సరికాదు

### -ప్రభుత్వాసుపత్రిపై బిఆర్ఎస్ నాయకులకు నమ్మకం లేదు

### -ప్రకటనలకే పరిమితమైన హరీష్‌రావు అభివృద్ధి

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 31, మనం న్యూస్ః జిల్లాలో హత్యా రాజకీయాలు సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తి దాడి కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలి పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రభుత్వాసుపత్రికి కూతవేటు దూరంలో దాడి జరిగిన స్థలం ఉన్నప్పటికీ ప్రభుత్వ దవాఖానాలో చికిత్స చేయించకుండా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుపోవడం విడ్డూరమన్నారు.ఆరోగ్యశాఖ మంత్రి అయిన మంత్రి హరీష్‌రావు ప్రతి మీటింగ్‌లో కార్పోరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ దవా ఖానాలు ఉన్నాయని గొప్పలు చెప్పడం తప్ప వైద్యం ఎక్కడ ఉందని ప్రశ్నిం చారు. ప్రభుత్వ దవాఖానాలు ప్రజలకు మాత్రమేనా, రాజకీయ నాయకులకు ప్రైవేటు ఆసుపత్రులా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు సమన్యా



యం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు పర్శరాములు, మండల అధ్యక్షులు జయంత్, ప్రధాన కార్యదర్శి స్వామి, ఉపాధ్యక్షులు జగన్, సీనియర్ నాయకులు జక్కుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి



హుస్నాబాద్,అక్టోబర్ 31,(మనం న్యూస్)ః భారత తొలి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆనంతరం పిసిసి సభ్యుడు

### పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి

కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే రాజ్యాంగంలో సామ్యవాదం అనే పదాన్ని చేర్చారన్నారు. దీంతో ప్రజలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని ఆయన తెలిపారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణం లాంటి ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకున్న గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు నియంతృత్వ పాలనను అవలంభిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజల హక్కులను కాలరాస్తున్నాయంటూ ఆయన ధ్వజమెత్తారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన గుర్తు చేసారు. సంక్షేమం, న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటేసి ఈ సారి గెలిపియ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, మండల అధ్యక్షుడు బంక చందు, కౌన్సిలర్ వల్లపు రాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, సింగిల్ విండో డైరెక్టర్ కల్లెపల్లి కావ్య, నాయకులు బొంగోని శ్రీనివాస్, వెన్న రాజు, భీక్యనాయక్, పోలు సంపత్, చిన్నవేని విద్యాసాగర్, బూరుగు సతీశ్, శ్రీశైలం, పున్న రంజిత్, పోగుల రాజ్‌కుమార్, బందెల హరీశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# రాజ్యాంగంపై దాడి చేస్తున్న బీజేపిని ఓడించాలి

### -దళితుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

### -డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 31, మనం న్యూస్ః భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపిని అధికారంలోకి రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్‌ల పరిరక్షణ, సామాజిక న్యాయ సాధనకు దేశవ్యాప్త ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం చేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు అమలు చేయాలనే డిమాండ్‌లతో డిబిఎఫ్, కేవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మంగళవారం హాజరై మాట్లాడారు. అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సమాజ సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రాష్ట్ర వ్యాప్తంగా చపడుతున్నామన్నారు. బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు పెరిగాయన్నారు. కార్పోరేట్ బహుల జాతి కంపెనీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రభుత్వ రంగ పెట్టుబడులను ఉపసహించుకోవడం చేస్తుందన్నారు. విస్తారమైన ప్రైవేటు రంగంలో ఉపాధిలో రిజర్వేషన్‌లు అమలు చేయడం లేదన్నారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పెత్తందారుల ఒత్తిడి వల్ల ఉపాధిపనికి నిధులు తగ్గించి పనిని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడడం లేదని, జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులను మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఎజెండాలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ దళిత నాయకులు రామస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సంగమేశ్వర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుబాషి సంజీవ్, హన్మకొండ దయాసాగర్, జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్, జై బీమ్ సంఘం జిల్లా అధ్యక్షులు పాతూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపిని నమ్ముకుంటే కుక్కతోకతో గోదారి ఈదినట్టే



## -జూటా మాటలు నమ్మి మోసపోవద్దు
## -రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు

గజ్వేల్, అక్టోబర్ 31, మనం న్యూస్ః బీజేపి పార్టీని నమ్ముకుంటే కుక్క తోకను పట్టుకొని గోదారి ఈదినట్టే అని మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ అభ్యర్థిగా గెలిచిన తర్వాత గజ్వేల్ ఎంతగానో అభివృద్ధి చెందిందని, గజ్వేల్ రూపురేఖలు మారాయన్నారు. సీఎం గజ్వేల్‌గా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. గజ్వేల్‌లో ఆసుపత్రి ఎంతో అద్భుతంగా సేవలందిస్తుందని, ఆర్ అండ్ ఆర్ కాలనీ దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. గజ్వేల్‌లో మిగిలిన 5 నుండి 10 శాతం పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. యువతపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, యువత కోసం ఉపాధికై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి రాదని, వారికి ప్రజలను మోసం చేయడం తప్ప ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడం తెలియదన్నారు. బీజేపి రాష్ట్రంలో ఒకటి రెండు సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. బీజేపి నాయకుల జూటా మాటలు నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



# జర్నలిజాన్ని అపవిత్రతకు గురిచేస్తే సహించేది లేదు

**టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి**



సంగారెడ్డి, అక్టోబర్ 31, మనం న్యూస్ః మీడియా పేరుతో ఎలాంటి గుర్తింపు లేని పత్రికలు, యూట్యూబ్ ఛానెళ్లు, ఐడి కార్డులను కొందరు సృష్టిస్తున్నారని టియూడబ్ల్యుజే సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు బండారు యాదగిరి మంగళవారం పేర్కొన్నారు. పవిత్రమైన జర్నలిజాన్ని అపవిత్రత పాలు చేస్తున్న అసాంఘిక శక్తులకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తమ సంఘం పిలుపునిస్తుందన్నారు. జర్నలిజం పట్ల ఎలాంటి అవగాహన లేని అసాంఘిక శక్తులు జల్సాలకు అలవాటు పడి, అడ్డదారుల్లో డబ్బులు సంపాదించడానికి జర్నలిస్టులుగా చెలామణి అవుతూ సమాజంలో సృష్టిస్తున్న అలజడి సహించరానిదన్నారు. ఇటీవల పలు జిల్లాల్లో నకిలీ విలేకరుల ముఠాను పట్టుకొని వారికి తమ సంఘం సరైన గుణపాఠం చెప్పిందన్నారు. అక్షరం ముక్క కూడా రాయడం రాని వారు జర్నలిజం ముసుగులో బెదిరింపులకు పాల్పడుతూ పబ్బం గడుపుకోవడం సిగ్గుచేటన్నారు. మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడ్డ గటాని రాజు అనే యువకుడి జేబులో ఏకంగా ఐదు మీడియా ఐడి కార్డులు దొరకడం విస్మయం కలిగిస్తుందన్నారు. అవన్నీ నకిలీ మీడియా సంస్థలు సృష్టించిన ఐడి కార్డులేనని, జర్నలిజం ముసుగులో ప్రతి గ్రామంలో ఇలాంటి అసాంఘిక శక్తులు పుట్టుకురావడం సమాజానికి పెను ప్రమాదంగా భావిస్తున్నామన్నారు. త్వరలోనే తమ సంఘం రాష్ట్ర కార్యదర్శ విరాహత్ అలీ ఆధ్వర్యంలో తగు కార్యాచరణ రూపొందించి జర్నలిజం వృత్తిలో మొలుస్తున్న ఇలాంటి కలుపు మొక్కలను ఏరివేసే చర్యలకు పూనుకోబోతుందన్నారు.

# మూడోసారి బిఆర్ఎస్ గెలుపు ఖాయం



## అభివృద్ధి చూసి పార్టీలోకి చేరికలు

## గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్, అక్టోబర్ 31, మనం న్యూస్ః త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల ద్వారా రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బీజేపి కార్యకర్తలు యువకులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో ఏఎంసి ఛైర్మన్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఉన్న గజ్వేల్, తెలంగాణ ఏర్పాటయ్యాక ఉన్న గజ్వేల్‌లో వందకు వందశాతం అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ మూడు పూటలా కడుపునింపుతున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను వివరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌పి కరుణాకర్, ఎర్ర కళ్యాణ్, బుర్కి ప్రశాంత్, బోయిని కలందర్, జైపాల్, శనిగారి దాచారంరాజు, మల్లేశం, డప్పు యాదగిరి, ఉడిది మల్లేశం, మండి కిష్టయ్యతోపాటు తదితరులు చేరారు. ఈకార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, నాయకులు దయాకర్‌రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.